# ఆ రాత్రి....!

"లోకం"

"ఎక్కడో నాటికో నూటికో గాని, ప్రతీదీ అంతే" అని మూర్తి.

"ప్రతీ ఆడదీ అంతేనా" అంటూ నేను.

"తప్పకుండా అంతే! స్త్రీ శ్రుతిపెట్టి బిగించి సిద్ధంగావుంచిన వీణలాటిది. అంతా మన మీటు నేర్పు."

"నీ మొహం...అలా అయితే వొహాక్కసారి ఎన్నిప్రయత్నాలుచేసినా కలసి రాకపోవటానిక్కారణం."

"చేతకానితనం" అన్నాడు.

నాలో వుడుకు రక్తం వుప్పొంగింది. ఎన్నాళ్లనుంచో నాలో జాగ్రత్తగా పోషించుకొంటూ వొచ్చిన నియామకాలమీద బాంబులవర్షం...మళ్లా మూర్తి అన్నట్టు...భ...యం...ఏమైతే కాని, వెధవ భయం. జడుస్తూవుంటే జడుపే. ఎక్కడికక్కడికి తెగించేస్తే సరి......

తల నొస్తోందని మూర్తిగాడు బిచాణా వేశాడు. నాకు కన్ను పొడుచుకొంటే నిద్రరాదు. పోనీ అలా సినిమాకెళ్దామని బయల్దేరాను. (సెకెండ్ షో.) నేనూ హాల్లోకెళ్లేసరిక్కొంత మట్టుకైపోయింది, ఏదో కుర్చీలో కూలబడ్డా. "బాలనాగమ్మ" సాఫీగా వెళ్తోంది. పుష్పవల్లి నృత్యం! ...అబ్బా! 'అందాల భరిణె' అని వూరికే అన్నారా మరి. ఏవో నాతల్లో ప్రణయరీల్సు. ఎంత చూచినా ఆ సౌందర్యనిధిని చూడాలనిపిస్తోంది.

ఇంతలో film తెగిందిగామోసు తెరమీద Advertisement slide ఉత్తనే నాల్గువైపులా పరకాయించి చూచాను. నాకళ్లు జిగేల్మన్నాయ్. నా కనతి దూరంలో నేవున్న కుర్చీలోకి గెంతింది నా మనోకన్నియ...ఇంతలో interval లైట్లు 'భల్లు' మన్నాయి...వెల్తుర్లో "బేసరి" మరి జిగజిగ మంటోంది. నా కళ్లు నన్ను లక్ష్యపెట్టకుండా అటువేపే బిగుంచుకు కూచున్నాయి. తొణకని సౌందర్యం, బర్మాముడిచుట్టూ అర్థచంద్రాకృతిగా పుష్పధారణ! పైట వోమాదిరిగా మీదికి లాగిందేమో...అబ్బ! తెల్లని గుండ్రని అరటి దవ్వల్లాటి దండలూ...ఆ పల్చటి తెల్లటి గ్లాస్గో చీరలోంచి అండర్వేర్... పాదాలకి దాసోహం చేస్తున్న ముఖమల్ సేండిల్స్ కొంపతీసి మామూర్తి చెప్పిన తెలుగుపండిట్ ద్వితీయ కళత్రం కాదు గద. ఏమంటారా? ఆమెట సాధారణంగా తన కర్మంకొద్దీ దొరకిన 60 ఏళ్ల ముసలి మొగుణ్ణి పెందిరాళే జోకొట్టి, అనునిత్యం సినిమాహాలు వేపుకి park కి పోతుందనీ...పోయింౘూరుకోక పక్కచూపులతో అందమైనఅబ్బాయిల్ని హతమార్చేస్తుందని వూళ్ళో టాక్. అది కాక ఈమె personality మా మూర్తి చెప్పినావిధతో coincide బౌతోంది. మరిహాను సందేహమెందుకూ? మూర్తి చెప్పిన ముసలాడి పెళ్ళామని వూహ. మా నాల్గుకళ్లూ కలుసుకొన్నాయి. ఆమె పెదవులమీద చిరునవ్వు నా పెదిమల మీదికి పరుగెత్తింది. అంతే understanding మళ్ళా ఆట మొదలెట్టారు. ఇంటర్వెల్ తర్వాత...ఆమె వో చిన్న దగ్గుదగ్గి చేతి రుమాలూపుకుంటూ ప్రక్కనుంచే నన్ను తాకుతూ దారితీసింది. నా వుషార్ బుగ్గిపాలైంది. అయిదు నిముషాలు...10...పావుగంట.

ఆమె అలానన్ను రాసుకొని పోవటం నా కళ్లల్లోకి చూట్టంలో ఎన్ని అర్థాలు. ఎన్ని వలపు కమ్మలు వలవలమన్నాయి. ఆమె ఈ సందడంతా నన్నుకూడా లేచి రమ్మనమని భావమా? సరే కానీ! మరి పిరికితనం లాభంలేదని, పిల్లిలా లేచి సినిమాహాల్ దాటాను. ఆమె రోడ్డుమీద ఎలిక్ట్రిక్ పోల్

* "శ్రీవిస్ ఆమ్లా" తలనూనె ఒకసారి వాడినచో మరి మీరు విడువరు. *

వద్ద నుంచోనుంది. నన్ను చూసిందో లేదో తటపట అడుగులు వేసింది. నా కాళ్లు నాకు తెలియకుండానే ఆమె వెనకాల పడ్డాయి. వెనక్కి మారుచూస్తూ పమిట కొంగు ముందుకు లాక్కుంటూ పతివ్రతలా నడచి పోతోంది. మంత్రముగ్ధుణ్ణి నేను! పలుకరిద్దామని నాకుంది. మళ్లా చిరుభయం. ఏవిటో అలా నడిచేస్తున్నా. ఇంతలో ఆమె ఆగింది. నేనూ ఆగాను. ఆమె ప్రవేశించింది గేట్ తెరచుకొని. అదో చిన్న మేడిల్లు. సైట్ క్వీన్ సువాసనలు...ఆమె వెనకాలే మేడమీద గదిలోకి జొరబడ్డాను. గదినిండా తారల ఫోటోలు. ప్రణయ చిత్రాలు of-course నగ్నంవి.

"అలా కూచోండి." అని పేము కుర్చీ చూపి దిగింది.

తయారండీ! ఓ పల్చటి చీరా, బాడీ...బాడీ తొంగి వుబ్బిన రొమ్ము. అచ్చంగా బ్రాహ్మడు లేనగు మెట్టరు పెళ్లాం ఎంతలాటిదైనా ఇంతపోకిరీ వేషాలు వేస్తుందా? అబ్బే! ఏదెలావున్నా ఆహా నా సెంటు వాసన నన్ను మింగేస్తోంది. ఇప్పుడు బోధపడ్డది. ఈమె "సెంటు బుడ్డీ" అని. కాలేజీ కుర్రాళ్లు ఈ వేశ్యలలామకు ప్రసాదించిన బిరుదది. సెంట్ అంటే చచ్చేదట ముండ. అంతిష్టం. ఇవన్నీ జ్ఞాపకమొచ్చేసరికి నా వొళ్లు వచ్చింది. నానరాల్లో రోద.

ఇంతలో గుభీమని నావొళ్లో దూకి నన్ను కౌగలించుకొని జేబు తడిమింది. ఏముంది? దాని శ్రార్ధం. ఓ బెర్ర్ సిగరెట్ ముక్క. నాకు నవ్వు దుఃఖమున్నా.

"దమ్మిడీ లేంది ఇంతపట్నంలో ఎలా బ్రతుకుతున్నావయ్యా" అంది కడుపు మండింది గాబోలు.

"నీలాటివారు లేరూ సప్లయి" కన్నా.

"తిరిగిదోవాటా" అంటూ ఏడిప్పేతి, చీదరింపు మొహంతో నన్ను నెట్టేసి దిగిపోయింది.

5 నిమిషాలు నిశ్శబ్దత!

దాని జాడ కనబడితే ఒట్టూ.

నన్ను నెట్టేసిపోవటం దాని అభిప్రాయం కనుక్కున్నా. నేనూ చల్లగా ఇంటి మొహం పట్టాను. తోవల్లా నా కడుపులో నవ్వు. ఎప్పుడు ఈ నాటకమంతా మూర్తితో చెబుదామా అని తొందర.

రెండు గంటల రాత్రి.

"మూర్తీ...మూర్తీ"

మూర్తి లేచి తలుపు తీశాడు.

"ఒరే చిన్న Adventure" అన్నా.

'ఏవిటో' అంటూ నాకో సిగరెట్ విసరాడు తనొకటి వెలిగించి.

జరిగిన ఫార్సు విశదంగా వినిపించాను.

"సెంటు బుడ్డీ మాయల్లో పడ్డావురా" అంటూ వాడు కడుపు చెక్కలయ్యేటట్టు నవ్వు. నాకు నవ్వు.

మరి మీకో?


డాక్టర్ శతపతిగారిచే-శతపథీస్ రిసెర్చి లేబరేటరిలో అయిదు సంవత్సరములు పరిశోధింపబడి కనిపెట్టబడిన

"సూతికానాశ్"

స్త్రీల సూతికా వ్యాధులపై అమోఘంగా పనిచేయును,

పది దినములకు సరిపోవు మందు రూ 10.

"అనాశనాశ్"

బిడ్డలపట్టి పీడించే సర్వవిధములైన అనాశ వ్యాధులపై అమోఘంగా పనిచేయును,

గ్యారంటీ

పక్షమునకు సరిపోవుమందు రూ 5.

వివరములకు:

Manager,

Satapathi's Research Laboratory,

Naupada, (Vizag Dist)